ANDHRA JYOTI Vijayawada, Regd. No. H 543 ★★★ Telephone 1347

122117

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

	పోస్టాఫీసు ద్వారా రు. పై.	బోనద్వారా రు. పై.
ఒక మాసానికి	3-25	3-75
మూడు మాసాలకు	9-50	11-25
ఆరు మాసాలకు	19-00	22-50
సంవత్సరానికి	38-00	45-00

మ్యూనేజింగ్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

కొత్తపైరాలు : పాతపై మోజు

[illegible] రాకపూర్వం [illegible] గుర్రాలనే వాహనాలుగా వాడే వారు. ఇప్పుడు [illegible] కాగల దేశాలలో [illegible] గుర్రాలపై మోజు పెరుగుతున్న ఇటీవల గ్రామీణ [illegible] లలో గుర్రాలను వాహనాలుగా వుపయోగించడం అధికమైనది

సంపుటి 6 :: సంచిక 349 | విజయవాడ, జూన్ 22, 1966 బుధవారం | 6 పేజీలు :: 10 పైసలు

ఆరేళ్లుగా నాయకుల సయోధ్యకై అవిరళంగా సాగిన కృషి

సంజీవరెడ్డి, సంజీవయ్యగార్ల మధ్య జరిగిన ఒడంబడిక పుట్టుపూర్వోత్తరాల వివరణ

"ఇది వర్గాల సమ్మేళనం కాదు; సమైక్యసాధనలో భాగస్వామ్యం"

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 21—

శ్రీ సంజీవరెడ్డి, శ్రీ సంజీవయ్యగార్ల కలయిక గత ఆరేళ్ళుగా జరిగిన అవిరళకృషి ఫలితమేకాని, హఠాత్పరిణామం కాదని ఇక్కడి కాంగ్రెసు వర్గాలవారు వ్యాఖ్యానిస్తున్నారు.

ఈ కలయిక వర్గాల సమ్మేళనం, వెనుకటివి వారసత్వం [illegible] అభిజ్ఞవర్గాలవారు వివరిస్తున్నారు.

అయితే ఈ నెల 12 వ తేదీన ఢిల్లీలో ఒక మిత్రుని గృహంలో శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ సంజీవయ్యల సమావేశం సుమారు గంటన్నరసేపు జరిగినదని, ఆ సమావేశంలో తనకు బలం వున్నట్టు ముఖ్యమంత్రి మాటాడడం, శ్రీ సంజీవయ్యకు అంతగా అభిలషణీయంటే తనతో చేరవచ్చునని చెప్పడం శ్రీ సంజీవయ్యకు ఆశ్చర్యం కలిగించినదని అభిజ్ఞవర్గాలవారన్నారు.

పైగా ముఖ్యమంత్రి అంతకుముందు తన రాయబారులద్వారా అందజేసిన సూచనలను గురించి ప్రస్తావించలేదు.

విశ్వాసం మరింత విశ్వాసాన్ని పెంపొందింపగలదని, ఈ ప్రాతిపదికపైనే తనతో చేరవచ్చునని శ్రీ సంజీవయ్యతో శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పినట్లు తెలుస్తున్నది.

ముఖ్యమంత్రి పైఖరి శ్రీ సంజీవయ్యకు విరాళ కలిగించినదని, ఈ విషయంలో తనకు ఒక నిర్ధారణకు రావడానికి దారితీసినదని తెలుస్తున్నది.

శ్రీ సంజీవరెడ్డి సన్నిహితులు ఈ అవకాశాన్ని తీసుకొని శ్రీ సంజీవయ్యను శ్రీ సంజీవరెడ్డివైపు త్రిప్పుకొనడానికి ప్రయత్నించినట్టు కనిపిస్తున్నది.

ఈ కృషిఫలితంగానే గత శనివారంనాడు శ్రీ సంజీవయ్య బసలో శ్రీ సంజీవరెడ్డి శ్రీ సంజీవయ్యల సమావేశం జరిగింది. శ్రీ సంజీవయ్యతో ఒప్పందానికి రావడంలో శ్రీ సంజీవరెడ్డి త్వరితంగా వ్యవహరించారు.

అయితే శ్రీ రఘురామయ్య ఈ ఉదయం పేర్కొన్నట్లు ఇది ఎంతవరకు మనుష్యుల కలయిక మాత్రమేకాక హృదయాల కలయిక కాగలదో వేచిచూడాలని కాంగ్రెసు వర్గాలవారు ఇంకా అభిప్రాయ పడుతున్నారు.



"కొత్తయ్యా" సువార్త

సంజీవరెడ్డి, సంజీవయ్యగార్ల సయోధ్యను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసువాదులకు "సువార్త"గా శ్రీ కొత్త రఘురామయ్యగారు అభివర్ణించారు.

ఒడంబడికపట్ల సర్వత్రా హర్షం

కాంగ్రెసువాదులతో సుదీర్ఘ చర్చల పిమ్మట శ్రీ దామోదరం సంజీవయ్య ప్రకటన

'సంస్థ చరిత్రలోనే నవశకాన్ని సృష్టించింది' అని శ్రీ కొత్త రఘురామయ్య విశదీకరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 21—

త్రినకు. శ్రీ సంజీవరెడ్డికి మధ్య కుదిరిన సయోధ్య కాంగ్రెసు వాదులలో సర్వత్రా హర్షామోదాలను పొందినదన్న విశ్వాసం రెండు రోజులుగా రాష్ట్రంలోని కాంగ్రెసువాదులతో జరిపిన చర్చల ఫలితంగా తనకు కలిగిందని కేంద్ర సరిత్రమంత్రి శ్రీ సంజీవయ్యనే దీక్కడ పేర్కొన్నారు.

మూడురోజులు ఇక్కడ వుండి నేడు మద్రాసు వెళ్ళేముందు పత్రికాగోష్ఠిలో శ్రీ సంజీవయ్య పై అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఈ మూడురోజుల చర్చలు తనకెంతో సంతృప్తిని, ప్రోత్సాహాన్ని కలిగించాయని శ్రీ సంజీవయ్య చెప్పారు.

ప్రదేశ్ ఎలెక్షన్ కమిటీలో ఖాళీగా వున్న స్థానాన్ని భర్తీకోసే కమిత్తం వి. సి. సి. సమావేశాన్ని ఏర్పాటుచేయించడానికి జరగుతున్నట్టు చెప్పబడుతున్న యత్నాలను గురించి ఒక విలేకరి ప్రశ్నించగా, "వేచి చూడండి" అని శ్రీ సంజీవయ్య జవాబిచ్చారు. "మేము కలిసి పనిచెయ్యాలని నిర్ణయించుకున్నామంటే, ఏదో లక్ష్యాన్ని సాధించాలన్న దృష్టితోనే ఈ నిర్ణయానికి వచ్చాము. రాజకీయంగా ఒక చర్య సమర్థనీయమా కాదా అనేదే ప్రధానమైనది. ఇప్పుడు ఆ ప్రశ్న మీ ముందు వుంది" అని అన్నారు.

(మిగతా 2 వ పేజీలో)

"ఆశ్చర్యపడ లేదు, ఆందోళన చెందలేదు"

శ్రీ సంజీవరెడ్డి, శ్రీ సంజీవయ్యల సయోధ్యపై ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వ్యాఖ్య

మద్రాసు, జూన్ 21—

ఆంధ్ర రాజకీయాలలో అయి కలసివనిచేయాలని శ్రీ సంజీవరెడ్డి, శ్రీ సంజీవయ్యలు తీసుకున్న నిర్ణయం తనకు ఆశ్చర్యంగాని, ఆందోళనగాని కలిగించలేదని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి దీక్కడ పత్రికలవారితో అన్నారు.

ఒక ప్రశ్నకు శ్రీ బ్రహ్మానందరెడ్డి సమాధానమిస్తూ వారు పేర్కొంటున్నట్టు కాంగ్రెసు ప్రయత్నం దృష్ట్యానే వారు ఆదిమంగా నిర్ణయమే నన్నారు.

ఇదివరకే జరిగిన మహారాష్ట్ర, మైసూరు, మద్రాసు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రుల సమావేశంలో పాల్గొన్న తర్వాత నిన్న రాత్రి ఇక్కడకు వచ్చిన శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ మధ్యాహ్నం బయలుదేరి హైదరాబాద్ వెళ్ళారు.

"వియత్నామ్ యుద్ధం ప్రపంచ చరిత్రలోనే ఆటవికమైనది"

ఉభయపక్షాలు తమ మొండిపట్టు వీడనిదే సంప్రతింపులు సాధ్యంకావని ఉథాంట్ సూచన

తన పదవిని వచ్చేసారికూడా కొనసాగించే విషయం ఇప్పుడే చెప్పజాలనని ప్రకటన

న్యూయార్క్, జూన్ 21—

వియత్నామ్ యుద్ధం ప్రపంచం చరిత్రలోనే ఆటవికమైనదని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నిన్న ఇక్కడ చెప్పారు.

నిన్న ఇక్కడ జరిపిన పత్రికాగోష్ఠిలో ఉథాంట్ మాట్లాడుతూ, వియత్నామ్‌లో పరిస్థితి విషమించినదని, ఉభయ పక్షాలవారు తమతమ విధానాలను వదలించనంతకాలం సంప్రతింపులు ప్రారంభించడం దుస్సాధ్యమని ఉద్ఘాటించారు.

కార్యనిర్వాహక సమితి ప్రధాన కార్యదర్శి పదవికి తాను తిరిగి అభ్యర్థిగా వుండేదీ, లేనిదీ అయన స్పష్టంగా చెప్పలేదు. సమితి ప్రధాన కార్యదర్శి పదవికి తదుపరి సంఘం మరొక వ్యక్తిని ఎన్నుకున్నపక్షంలో తాను సంతోషించగలనని అన్నారు.

కొత్త వ్యక్తిని అన్వేషించడం ఒక సమస్య కాదని, సమితి ప్రధాన కార్యదర్శి పదవిని కొనసాగించడానికి తాను సిద్ధంగా వున్నదీ, లేనిదీ యూరప్ పర్యటన ముగించి వచ్చే జూలై తొమ్మిదవ తేదీనాటికి తిరిగి వచ్చినతర్వాత ఒక ప్రకటన చేయగలనని ఉథాంట్ తెలియజేశారు.

హ్యూ నగరంలో బౌద్ధభిక్షువుల అగచాట్లు

హ్యూ, జూన్ 21— ఇక్కడి వియత్నామ్ పోలీసులతో వగోడాలో సమావేశమైన 1500 మంది బౌద్ధభిక్షువులు నర్గించవలసికాని అగచాట్లకు లోనవుతున్నట్టు తెలియవచ్చింది.

వగోడాలో భిక్షువులు అరెస్టవుతున్నారనే గురికత్యే ప్రదేశం కలదని, అంటువ్యాధులు వ్యాపించే సూచనలు కలవని అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థ సహాయం కోరుతూ భిక్షువులు నిన్న విజ్ఞప్తి చేశారు.

సైగాన్ ప్రభుత్వసైనికులు ఈ వగోడాను చుట్టుముట్టి, ఆహార పదార్థాలు, కనీస వస్తువులు సరఫరాకాకుండా నిలిపివేశారు. 18 సంవత్సరాల బాలిక నాలుగు రోజుల క్రితం నిప్పు అంటించుకొని ఆత్మాహుతి చేసుకున్న బౌద్ధ కీహం ఇప్పటికీ ఆ వగోడా ఆవరణలోనే వున్నందువల్ల, కలరావ్యాధి వ్యాపించే ప్రమాదం కలదని పేర్కొన్నారు.

ఈ వగోడాలో 400 మంది అనాథలు, భిక్షువులు, పిల్లలు మొత్తం 1500 మంది వున్నారు. ఇది రెండు రోజులుగా సైగాన్ సైనికుల దిగ్బంధంలో వున్నది.

తన అధికారాన్ని వ్యతిరేకిస్తున్న హ్యూ నగరాన్ని ప్రధాని గుయెన్‌కావోకి ఇప్పుడు తన చెప్పుచేతలలో పెట్టుకొనగలిగారు ప్రముఖ బౌద్ధనాయకుడైన థిచ్ ట్రిక్వాంగ్‌ను అనుమతితోనే నిర్బంధించి, ఇయటివారితో టి సంబంధాలులేకుండా చేయడంతో ఈ కార్య సాధ్యపడింది.

థిచ్ ట్రిక్వాంగ్ సుమారు 15 రోజులుగా ఆహారం లేనందువల్ల 24 పౌన్లు బరువు తగ్గిపోయినట్టు ప్రకటించారు.

అమెరికన్ సైనిక స్థావరంపై దాడి

సైగాన్, జూన్ 21—దక్షిణ వియత్నాం మధ్యభాగంలో చురైకు తొమ్మిది మైళ్ళ దూరంలో వున్న అమెరికన్ సైనికస్థావరంపై 50మంది వియత్కాంగ్ గెరిల్లాలు నిన్నఉదయం దాడిచేసి విశేషనష్టం కలిగించినట్టు సమాచారం చేరింది.

సైగాన్‌కు 80 మైళ్ళ దూరంలో వియత్కాంగ్ దళాలకు ఆయుధాలు కొనిపోతున్న ఒక పడవను అమెరికా నౌకాదళం సైనికులు మూడు గంటలపాటు కాల్పుల అనంతరం ఒడ్డుపట్టించారు. మెకాంగ్ డెల్టాప్రాంతంలో ఈ సంఘటన జరిగింది. ఈ పడవ ఎవరిదో ఎక్కడనుంచి వస్తున్నదో తెలియలేదు.

ప్రపంచ బౌద్ధసంఘం ప్రకటన

బ్యాంగ్‌కాక్, జూన్ 21— దక్షిణ వియత్నామ్ సైనిక ప్రభుత్వానికి వ్యతిరేకంగా తాను కొనసాగిస్తున్న ఉద్యమానికి తోడ్పడ వలసిందిగా సైగాన్ బౌద్ధమఠంవారు చేసిన విజ్ఞప్తిని ప్రపంచ బౌద్ధసంఘం తిరస్కరించింది.

రాజకీయాలలో తమ సంస్థ ప్రవేశించరాదని నిర్ణయించినట్టు సంస్థ ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

హ్యూ నగరంలో బౌద్ధనాయకుని అరెస్టు

హ్యూ, జూన్ 21 — దక్షిణవియత్నామ్‌లో ప్రముఖ బౌద్ధమఠ నాయకుడు థిచ్ ట్రిక్వాంగ్‌ను నిన్న ఇక్కడ పోలీసులు అరెస్టుచేశారు.

సైగాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా థిచ్ ట్రిక్వాంగ్ కడచిన 12 రోజులుగా నిరాహారదీక్ష జరుపుతున్నారు.

శ్రీ కోకా సుబ్బారావు

భారత ప్రధాన న్యాయమూర్తిగా నియామకం: అధికార ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 21— సుప్రీంకోర్టు జడ్జి శ్రీ కోకా సుబ్బారావు భారత ప్రధాన న్యాయమూర్తిగా నియమితులైనట్టు నిన్న ఇక్కడ అధికారపూర్వకంగా ప్రకటించారు.

శ్రీ ఎ. కె. సర్కార్ భారత ప్రధాన న్యాయమూర్తిగా జూన్ 30వ తేదీన పదవీ విరమణ చేస్తారు. అదే రోజున జస్టిస్ శ్రీ సుబ్బారావు నూతన పదవీస్వీకారం చేస్తారు.

నాలుగైదు నెలలలో చాలవరకు ఆర్థిక సమస్యల పరిష్కారం

— ప్రధాని ఇందిర ఆశాభావం

రాజోలేట్, జూన్ 21—

ఆర్థిక రంగంలో ప్రస్తుతం ఏర్పడిన చిక్కులను వచ్చే నాలుగైదు నెలలలో మనం అధిగమించగలమన్న ఆశాభావాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి వ్యక్తంచేశారు.

విన్న ఇక్కడ జరిగిన బహిరంగసభలో మెరుగుపరచడానికి, వారి దారిద్ర్యాన్ని రూపుమాపడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో వున్నదని, ఇందుకు అందరి సహకారం అవసరమని ఇందిర అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తా సభ్యసారంభంలో ప్రధానికి స్వాగతం చెబుతూ, వెనుకబడిన నరి హద్దు జిల్లాల పురోభివృద్ధివల్ల ఆమె ప్రత్యేక శ్రద్ధచూపగల్గినన్న ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిణి శ్రీమతి సుచేత కృపలాని కూడా ప్రసంగించారు.

ప్రధాని ఇక్కడకు రాగానే ప్రజలు అమితోత్సాహంతో ఆమెకు హృదయస్వాగతం పలికారు.

రాజోలేట్ కాంగ్రెసు కమిటీ, జిల్లా నగరికా సమితి, కంటోన్మెంటు బోర్డుల తరఫున ఆమెకు స్వాగత పత్రాలు సమర్పించబడ్డాయి.

ప్లానింగ్ కమిషన్‌లో ప్రత్యేక విభాగం

మొన్న ప్రధాని ఇందిరాగాంధి పాలిజిల్లాలోని శ్రీనగరలో ఏర్పాటయిన బహిరంగసభలో ప్రసంగిస్తూ, దేశంలోని పర్వతప్రాంతాలకు సరిగా పథకాలను రూపొందించడానికై ప్లానింగ్ కమిషన్‌లో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటుచేయనున్నట్టు తెలిపారు.

తక్కువ ఆదాయంగల వర్గాలవారి ప్రయోజనంకోసమై దేశవ్యాప్తంగా నిత్యావసర వస్తువులను సబ్సిడీ రేట్లకు విక్రయించడానికి ప్రభుత్వం కర్యాలు గైకొనగలదని కూడా ఆమె అన్నారు.

భూటాన్‌లో ఆటోమాటిక్ టెలిఫోన్ ఎక్స్ఛేంజి

గాంగ్‌టక్, జూన్ 21—రెండు వందల లైన్లుగల ఆటోమాటిక్ టెలిఫోన్ ఎక్స్ఛేంజికి ఇటీవల తింపులో భూటాన్ రాజు ప్రారంభోత్సవం చేశారు.

ఈ ఉత్సవానికి పెక్కుమంది భూటాన్, భారతీయ అధికారులు హాజరయ్యారు.

లోకంతీరు

"మనకు రాగద్వేషాలు తగవు. వచ్చే జనరల్ ఎన్నికలలో ఎవరు మనకు టిక్కెట్టు ఇవ్వగలరో వారినే మనం బలపరచాలి."

నిర్యాణము



శ్రీనాదెళ్ళ వెంకటదాసు
బి. యస్సి., [ఎల్] ఎల్.టి.
జననము (కవుతరము)
26-5-1901
మరణము
14-6-1966

వీరు 1921 నుండి 1924 వరకు ఇంగ్లండువందు [illegible] విద్యాలయమునందు [illegible] చదివి [illegible] పొందినారు.
వీరు ప్రథమమున [illegible] కంపెనీ [illegible] చేరి [illegible] చేరినారు. తదుపరి బి. బి. యస్. [illegible] నగరము, [illegible], పి. పి. లిమిటెడ్ సెంట్రల్ [illegible] పదవీ [illegible] చేసినారు.
అకస్మాత్తుగ జయపూర్ [illegible] కంపెనీ [illegible] చేరి [illegible] చేసినారు. ఆ సమయంలోనే [illegible] సాగరమున మునిగి 14-6-1966 తేదీన దివంగతులైరి.
ది 26-6-66 న రాయదుర్గములో తర్పణ జరుపబడును.
వీరి ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చుగాక! ఇట్లు.
బంధుమిత్రులు.

1966 జూన్ 22 బుధవారం
శ్రీ పరాభవనామ సంవత్సర
ఆషాఢ శుద్ధ చవితి
చవితి: మ॥ 3.40 అశ్లేష: రా॥ 11.40
వర్జ్యం: మ॥ 1.23 నుంచి 2.51 వరకు

1966 జూన్ 23 గురువారం
శ్రీ పరాభవనామ సంవత్సర
ఆషాఢ శుద్ధ పంచమి
పంచమి: మ॥ 12.56 మఘ: రా॥ 9 47
వర్జ్యం: మ॥ 10.43 నుంచి 12.12 వరకు
,, తె॥ 5.07 ,,

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

తిరుపతి సభ తీర్మానం

ఏడు కొండలవాని సన్నిధిలో జరిగినందువల్ల కాదు గాని, మొత్తంపై తిరుపతిలో ముఖ్యమంత్రుల సమావేశం చేసిన తీర్మానం ఫలప్రదం కాగలదనే నమ్మకం కలుగుతున్నది.

సమావేశమైన నలుగురు ముఖ్యమంత్రులు ఆంధ్ర, మద్రాసు, మహారాష్ట్ర, మైసూరులకు చెందినవారు. ఈ రాష్ట్రాలకు తమలో తమకు ఏవేవో విభేదాలున్నాయి; కొన్ని ఇటీవల తీవ్రరూపం ధరించినవి కూడా వున్నాయి. అయినా, తమ రాష్ట్రాలలోని దుర్భిక్ష ప్రాంతాల అభివృద్ధి విషయం వచ్చేసరికి నలుగురు ముఖ్యమంత్రులు ఏకం కాగలిగారు; ఏకగ్రీవంగా తీర్మానం చేయగలిగారు. ఇదే ఆశాజనకమైన విషయం.

ఈ నాలుగు రాష్ట్రాలలోని దుర్భిక్ష ప్రాంతాలు ఒకదాని నొకటి ఆనుకుని గొలుసు కట్టుగా విస్తరించి వున్నాయి. తూర్పు, పడమటి కనుమల మధ్య వ్యాపించివున్న ఈ ప్రాంతాల విస్తీర్ణం 98 వేల చదరపు మైళ్ళు; జనాభా రెండున్నర కోట్లు. ఇంత పెద్ద ప్రదేశంలో, ఇంత మంది జనం తరతరాలుగా అనావృష్టికి, దుర్భిక్షానికి లోనౌతూ అతి దయనీయ స్థితిలో కాలం గడుపుతున్నారు. కడచిన మూడు ప్రణాళికలలో తాత్కాలికంగా ఉపశమన కార్యక్రమాలు తప్పితే, ఆ ప్రాంతాల సమగ్ర, శాశ్వతాభివృద్ధికై ఎట్టి ప్రయత్నం జరగలేదు.

ఇప్పుడు అటువంటి ప్రయత్నం చేయాలని ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు నిశ్చయించారు. ఏ రాష్ట్రాని కది తనకు తానొక పథకం తయారుచేసుకొనడం అంతగా ప్రయోజనకరం కాదు. దుర్భిక్ష ప్రాంతాలొక గొలుసుగా వుండడాన్నిబట్టి, వాటి విస్తీర్ణం, జనాభానుబట్టి జాతీయ స్థాయిలోనే ప్రయత్నం జరగాలి; పథకం తయారు కావాలి. ఇందుకోసం చాలా హెచ్చుగా ధనం కావలసి వుంటుంది. శ్రీ బ్రహ్మానందరెడ్డిగారి అంచనా ప్రకారం వచ్చే పదేళ్ళలో కనీసం ఆరువందలకోట్ల రూపాయలైనా కావాలి. ఇంత ధన వ్యయానికి రాష్ట్రాల తాహతు చాలదు. కనుక, దీన్ని జాతీయ పథకంగా, చతుర్థ ప్రణాళికలో భాగంగా పరిగణించి ధన సహాయం చేయాలని ప్లానింగ్ కమిషన్‌ను కోరడానికి ముఖ్యమంత్రులు నిశ్చయించారు.

ముఖ్యమంత్రులకు ఈ విషయమై తమలో తమ కెట్టి విభేదాలు రాలేదు గాని, వారికి, కేంద్ర ఆహారశాఖ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం గారికి సభాప్రారంభంలో ఒక అభిప్రాయభేదం రాకపోలేదు. కేంద్రం ధన సహాయం చేస్తే చాలునని, ముఖ్య విషయాలు తాము చూసుకోగలమని ముఖ్యమంత్రుల వాదన. ధనం ఖర్చు చేసినంతలో అభివృద్ధి జరిగినట్టు కాదని, అంతకంటె ముఖ్యంగా, నిపుణుల సహాయంతో, శాస్త్రీయ పద్ధతులలో పథకాలు రూపొందాలని, వాటిని ఆధునిక విధానాల ననుసరించి అమలుచేయాలని శ్రీ సుబ్రహ్మణ్యం వాదన.

ఈ రెండు వాదాలలోను సరళత లేదు. ధనం లేనిదే ఎంత అక్కరని పథకాలున్నా ప్రయోజనం ఆలాగే, ధనం ఎంత ఖర్చు చేసినా శాస్త్రీయమైన, ఆధునిక పద్ధతులలో పథకాలు లేనిదే తిరిగి ఎప్పటిపాటే కాగలదు. అందుచేత చివరకు ఉభయ వాదాలను సమన్వయిస్తూ తీర్మానాన్ని రూపొందించారు. తిరుపతి సభ సాధించిన ముఖ్య విజయంగా దీన్ని చెప్పవలసివచ్చు.

నాలుగు రాష్ట్రాలలోని దుర్భిక్ష ప్రాంతాలలో భూమి సారవంతమైనదే; వ్యవసాయానుకూలమైనదే. అయితే, తగిన జలాధారాలే లభ్యం కావడంలేదు. అందుచేత ముందుగా అక్కడ జరగవలసింది భూగర్భ జల నిధుల సర్వే. దీనితోపాటు పరిశ్రమల అభివృద్ధికి పనికిరాగల ఖనిజ నిక్షేపాల సర్వేకూడా జరగాలి. ఇందుకోసం ప్లానింగ్ కమిషన్ అంతర్జాతీయ సహకారం తీసుకుని నిపుణుల బృందాలను పంపాలి. సర్వే వ్యయాన్ని భరించాలి. ఆ ప్రాంతాలలో సత్వర ఫలసాయానికి రాగల రకాల విత్తనాలను పరిశోధన ద్వారా సృష్టించడానికి, సరఫరా చేయడానికి చర్యలు తీసుకోవాలి. రూపొందుతున్న పథకాలను నాన బెట్టకుండా ఎప్పటి కప్పుడు అమలుచేయడానికి ధన సమకూర్పాయం ఏర్పాటుచేయాలి.

కేంద్రమంత్రి సూచనలపై, రాష్ట్ర ముఖ్యమంత్రుల ఆమోదంతో, ఉభయ తారకంగా రూపొందిన ఈ తీర్మానం అమలుకు ఇకపై చర్యలు తీసుకోవలసింది కేంద్రమే. అది తన బాధ్యతను తాను నిర్వర్తిస్తుందని ఆశించవచ్చునా?

ఇదీ తగునా?

"నేను చెప్పినట్టు చెయ్యండి. నేను చేసినట్టు చేయవద్దు" అని వెనకటికి ఒక మహానుభావుడు చేసిన హెచ్చరికను మన మంత్రులు అక్షరాలా పాటిస్తున్నారు.

"పొదుపు చెయ్యండి! దుబారా పనికి రాదు! నిరాడంబరంగా వుండండి!" అని మన మంత్రులు ప్రజలను ప్రతిదినం హెచ్చరిస్తున్నారు. అయితే, ఇది ప్రజలకు మాత్రమే శిరోధార్యం; తనకు కాదు.

కాకపోతే, ప్రధాని ఇందిరాగాంధి విజయవాడ వస్తున్న సందర్భంలో, ఆమెకు బస ఏర్పాట్లకై లక్ష రూపాయలపైగా వ్యయానికి రాష్ట్ర ప్రభుత్వం ఒడిగడుతుందా?

విజయవాడలో సకల సౌకర్యాలున్న ప్రభుత్వపు అతిథి గృహం ఒకటి లేదా? కేంద్ర, రాష్ట్ర మంత్రు లెవరు వచ్చినా అక్కడే బస చేయడంలేదా? నెహ్రూ, లాల్ బహదూర్‌లు సయితం అక్కడే దిగలేదా? అయినప్పుడు శ్రీమతి ఇందిరాగాంధికి అది పనికిరాదని రాష్ట్రాధినేతలు ఎందుకు భావించారో!

ప్రభుత్వపు గెస్టుహౌస్‌లో కాక, వేరొక చోట ఆమెకు బస ఏర్పాటు చేయడం ఏ కారణం చేతనైనా అనివార్యమైతే, దానికి బందరు రోడ్డులోని పి డబ్ల్యు. డి. బంగళాను నిర్ణయించడంలో ఆక్షేపణ లేదు. అది పాత కాలపు బంగళా కావడంచేత, ఏవో కొన్ని మరమ్మతులు అవసరమై వుండవచ్చు. బాజు దులిపి, సున్నంకొట్టి, తలుపులకు, దరవాజాలకు రంగులువేసి, దాన్ని బాగుచేయించడం సబబై వుండవచ్చు.

కాని, మరమ్మతుల పేరుతో ఒక కొత్త భవనానికి సరిపడినంత ఖర్చు ఎందుకు చేయవలసి వచ్చిందో? తలుపులు, కిటికీలతో సహా అన్నిటినీ మార్చివేయడం దేనికి? ప్రతి గదిని ఎయిర్ కండిషన్ చేయడం దేనికి? కొత్త ఫర్నిచర్ తెప్పించడం దేనికి? కనుచూపుమేరవరకు పరిసరాలను సయితం తీర్చిదిద్దడం దేనికి?

ఇంత అట్టహాసం చేస్తే, ఆమె పట్టణాలలో వుండేది అయిదు గంటలలోపు. దాని లో ఎక్కువ భాగం బయట కార్యక్రమాలకే సరిపోతుంది. బంగళాలో వుండేది గంట, గంటన్నర సేపు. ఈ కాసేపటి కోసమే ఇంత ఖర్చు చేయడం తగునా? ఈ విషయం ప్రధానికి తెలిస్తే ఆమె తన సీరు ఇంత దుబారా జరిగిందని నొచ్చుకోదా?

కనీ వినీ ఎరగని ఆర్థిక సంక్షోభంతో దేశం ఈనాడు సతమతమైపోతున్నది. వ్యక్తులేమి, ప్రభుత్వాలేమి ప్రతి రూపాయిని తూచి తూచి ఖర్చుచేయవలసిన సమయ మిది. పరిపాలనా వ్యయాన్ని తగ్గించుకొనడానికి తీవ్ర కృషిచేస్తున్నట్టుగా ప్రభుత్వాలు పదే పదే ప్రకటిస్తున్నాయి. విజయవాడలోని అనాలోచిత వ్యయ తర్వాత ఈ ప్రకటనలకు విలువ ఎలాగు బుగ్గిపాలౌతుందో?

ప్రధాని మాస్కో యాత్రపై ఊహాగానాలు

రూపాయి విలువ తగ్గింపు విషయంలో మాస్కో, వాషింగ్టన్‌ల నుంచి వెలువడిన వ్యాఖ్యలు ఢిల్లీకి కొంచెం ఆశ్చర్యమే కలిగించినవని చెప్పాలి. రూపాయి విలువ తగ్గింపువల్ల ఇండియాకు సహాయం చేయదలచిన దేశాలు ఒక్కసారిగా దాన్ని క్రుమ్మరించి వేస్తాయని, తన్మూలంగా విమర్శకుల నోరు మూత పడుతుందని ఇండియా ప్రభుత్వం అభిప్రాయపడింది.

కాని, పాశ్చాత్య దేశాల నుంచి అలాంటి ప్రకటన ఏమీ రాలేదు. అందువల్ల, ఢిల్లీలో కొంత కన్ఫ్యూషన్ వ్యక్తమైనది, ఇది ప్రధాని ఇందిరా గాంధీ విలేకరుల గోష్ఠిలో మొన్న వ్యక్తమైనది. ఆ సహాయం ఎప్పుడు వస్తుందో తనకు తెలియదని, అసలు వస్తుందో లేదో కూడా తెలియదని ఆమె ఒక ప్రశ్నకు జవాబు చెప్పింది. తాను త్వరలో మాస్కోకు వెళ్ళనున్నట్టుకూడా ఆమె వెల్లడించింది.

చేయదలచిన సహాయాన్ని వెంటనే వెల్లడించవలసిందిగా వాషింగ్టన్‌కు ఢిల్లీలోని అమెరికన్ రాయబార కార్యాలయంవారు ఆదేశాలు పంపినట్టు తెలుస్తున్నది. ఇందుకు అమెరికా విదేశాంగ శాఖ జవాబు వెంటనే రానే వచ్చింది. "వాయిస్ ఆఫ్ అమెరికా"లో ప్రసారమైన దాన్ని ఆలిండియా రేడియో ఒలే చేసింది కూడ.

ఇక, రూపాయి విలువ తగ్గింపు విషయమై మాస్కో అభిప్రాయం ఇటీవల "పావడా" వ్రాసిన సంపాదకీయంలోను, శ్రీ టూకేష్ గుప్తా చేసిన ప్రకటనలోను వ్యక్తమైనది. "స్వాతంత్ర్య సంపద్ధికి విదేశ ఇంక భుగపాటు సన్నడు జరగలే"దని శ్రీ టూకేష్ గుప్తా అన్నారు. శ్రీ గుప్తా ఇటీవలనే మాస్కోనుంచి తిరిగి వచ్చారు. ఆయనకు ప్రధాని పట్ల సానుభూతిపుంది. బ్రిటన్‌లో చదువుకున్న వ్యక్తి అయిన, శ్రీమతి గాంధి, ఆమె భర్త శ్రీ ఫిరోజ్ గాంధి స్నేహితులు.

ఈ సందర్భంలో మరి రెండు విషయాలు గమనార్హం. కేంద్రంలో ఇందిరా, గమల శాఖ మంత్రిగా వున్నప్పుడు శ్రీ కె. డి. మాలవీయ వల్ల మాస్కోకు ప్రత్యేకమైన అభిమానం వుండేది. ఇప్పటికీ ఆయన అంటే మాస్కోలో మంచి అభిమానం వుంది. ఇటీవల శ్రీ మాలవీయ ఏదో ఒక సందర్భంలో జపాన్ వెళ్ళి తిరిగి వస్తూ, మార్గమధ్యంలో మూడు రోజులపాటు మాస్కోలో ఆగాడు. వచ్చే నెలలో మాస్కో వెళ్ళనున్న శ్రీ కామరాజ్ పర్యటనకు ఆయన అక్కడ పూర్వరంగాన్ని సిద్ధం చేశాడని భావించబడుతున్నది.

ఆర్థిక సంక్షోభం కారణంగా కాంగ్రెసు నాయకత్వం వాషింగ్టన్‌కు లొంగిపోలేకని శ్రీమతి గాంధి మాస్కో నాయకులకు స్పష్టం చేయవచ్చు. ఎందువల్లనంటే ఇటీవల ఢిల్లీలో జరిగిన కొన్ని పరిణామాలు మాస్కోకు కొన్ని అనుమానాలు కలిగించాయి. మొదటిది-అమెరికాతో ఎరువుల ఒప్పందం. రెండవది- ఇథో-అమెరికన్ హైడ్రోపవర్, మూడవది- రూపాయి విలువ తగ్గింపు. శ్రీ నెహ్రూ మరణించినప్పుడే శ్రీమతి ఇందిర ఇండియా ప్రధాని కావాలని మాస్కో కోరినదంట. ఆమె మాట అంటే హిందీ విలువ హెచ్చు ఇచ్చే విధానాన్ని నిర్వహించడంలో ఆమె అన్నివిధాల అర్హురాలని మాస్కో అభిప్రాయం.

మాస్కో సహాయం ఏపాటిది?

అసలుప్రశ్న—ఈ విధానాన్ని ఇండియా నిలబెట్టుకోవడానికి మాస్కో ఏమి చేయగలుగుతున్నదే. ప్రాణాపాయకాక, విధిగా అది ఏమైనా సహాయం చేయగలదా? చేస్తే ఎంత? ప్రస్తుతం రష్యా తన ఆర్థిక వనరులను పాకిస్తానుకు, కొన్ని వర్ధమాన ఆసియా రాజ్యాలకు సహాయం చేయడంలో వ్యయం చేస్తున్నదంట. దాని నుంచి వచ్చే సహాయం అంత హెచ్చుగా వుండకపోవచ్చు.

మరొక ప్రశ్న—తాష్కెంట్ ఒప్పందాన్ని రష్యా ఎంత వరకు అమలు పరచగలదు?

చైనా ప్రోత్సాహంతో పాకిస్తాన్ చేస్తున్న సైనిక సన్నాహాలను చూస్తే, "అక్రోగో పాకిస్తాన్ ప్రమాదం" అని కేకలు పెట్టడం అధికారపక్షానికి ప్రయోజనకరమే. అయితే, కేవలం తమ సరిహద్దులను పటిష్టం చేసుకొనడానికి పాకిస్తాన్, చైనాలు ఆ సన్నాహాలను చేస్తున్నవని కొందరు దౌత్యప్రతినిధులు అంటారు.

తాము ఆక్రమించుకున్న జమ్మూ-కాశ్మీర్ భూభాగం ఇక శాశ్వతంగా తమ అధీనంలోనే వుంటుందన్న అభిప్రాయంతో ఆక్కడ రహదార్లు, వ్యవసాయం అభివృద్ధికి హెచ్చుగా అర్థ పెట్టాలని అయుబ్‌ఖాన్ నిర్ణయించినట్టు దౌత్యవర్గాలవారు తెలియజేస్తున్నారు.

ఏది ఏమైనా, వచ్చే కొలది మాసాలలో మనం చేయవలసిన నిజమైన యుద్ధం ధరల పెరుగుదల పైన. ఈలోగా అర్థిక మంత్రిత్వశాఖ "తికంకు స్వర్గం"లో వుంటుందని చెప్పాలి. అంటే దీని అర్థం-ధరలు పెరిగినంత మాత్రాన ఇప్పటి అధికార పక్షాన్ని ఎన్నికలలో ప్రజలు తిరస్కరిస్తారని కాదు. ఎన్నికలలో కాంగ్రెసును ఎలాగూ ఓడించలేమని భావిస్తున్న ప్రతిపక్షాలు ఈ లోగా ఈ సమస్యపై ఏదో హంగామా చేస్తూవుండవచ్చు. ఇప్పటికే అవి కొంత గందరగోళంచేసి, కొన్ని రాజకీయ, భాషా విషయక, ఆర్థిక సమస్యలపై విజయాలు సాధించాయి.

పోతే, ధరల పెరుగుదల విషయంలో ప్రధాని, ఆర్థిక మంత్రి ఇటీవల చేసిన ప్రకటనలను ప్రతిపక్షాలవారు ఉపయోగించుకొనవచ్చు. వర్తకులు ధరలను పెంచకుండా కొనుగోలుదార్లు జాగ్రత్తగా వుండాలని అర్థిక మంత్రి; అక్రమ వ్యాపారులు, బ్లాక్‌మార్కెట్టుదారులపై ప్రజలు యుద్ధం ప్రకటించాలని ప్రధాని ఇందిరా గాంధి అన్నారు.

దేశభాషా పత్రికల ధైర్యం

ఈ సందర్భంలో ప్రాంతీయ వార్తాపత్రికలు మంచి ధైర్యాన్ని ప్రదర్శించాయి. సంఘ వ్యతిరేక శక్తులపై ప్రజల పోరాటం ప్రారంభిస్తే, వారిపై పోలీసులను ఉసిగొల్పకుండా ప్రభుత్వం చూడకుండుందా? అని పీటిలో ఒకటి ప్రశ్నించింది. నేడు ఇండియాలో అణ్వాయుధాలు విడువబడ్డిన పోలు పట్టిన మంత్రులు వార్తాలాపి, మరింతగా కష్టపడవలసి శ్రీమతి ఇందిర మొన్న అన్న మాట ఎను ప్రకటన వందవర్ధ ప్రణాళికా ప్రారంభంలోనే అని వుండవలసిందని మరొక పత్రిక వ్రాసింది. దారిద్ర్యంతో పోరాడవలసిందిగా ప్రధాని ఇందిరా గాంధి ప్రజలకు విజ్ఞప్తి చేసింది. అయితే, ఇందుకు జాతీయ కార్యక్రమాలతో, జాతీయప్రభుత్వ నిర్మాణావశ్యకతను ఆమె గుర్తించిందా? మొత్తం దేశాయి మంత్రివర్గంలో చేర్చుకునే విషయంలో వచ్చిన ప్రశ్నకు ఆమె చెప్పిన జవాబుబట్టి, దేశంకేవలం తనయాయకత్వాన్నే అనుసరించాలన్న వుద్దేశ్యం ఆమెకువున్నట్లు కనిపిస్తున్నది. మనలను ఎదుర్కొంటున్న పంచోళ పరిస్థితి తీవ్రతను ఆమె గుర్తించింది. లేదా దాన్ని ఎదుర్కొనడానికి తనకు గల శక్తి సామర్థ్యాలను ఆమె సరిగా అంచనా వేసినట్టు లేదు. మొన్నటి పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగించిన తీరును బట్టి శ్రీమతి ఇందిరకు చెడకటి విడియం పోయినట్టు కనిపిస్తున్నది.

విదేశాలు విధించిన షరతులపై సహాయం తీసుకొనడానికి ఇండియా సిద్ధపడితే, మనం మన కాళ్ళపై ఆధారపడడానికి ఎంతో శ్రమపడవలసి వచ్చేదని కేంద్ర మంత్రివర్గం, ప్లానింగ్ కమిషన్‌ల అభిప్రాయం.

ఈ సందర్భంలోనే ఈ వర్గాలవారు మరొక ఉదాహరణను పేర్కొంటున్నారు. మొదటి

ఢిల్లీ డైరీ

—శ్రీ దుర్గాదాస్

ప్రపంచయుద్ధం తరువాత రష్యా, బ్రిటన్‌లు టర్కీ నాటోలో రెండు దేశాల నుంచి సహాయాన్ని స్వీకరించిందని వీరు అంటున్నారు. కిందటి యుద్ధానంతరం కూడా ఏ ఇతర దేశంకంటె కూడా అమెరికా నుంచి అసే హెచ్చు సహాయాన్ని పొందింది. పరిణామమేమంటే, అమెరికా ప్రభావాన్ని టర్కీ కాదనలేని పరిస్థితిలో వుంది.

ఆలిండియా రేడియో ప్రచారం

ధైర్య సాహసాలు ప్రదర్శించి, స్వతంత్ర నిర్ణయాలు తీసుకొనడంలో పేరెన్నికగన్న ప్రధాని ఇందిరా గాంధి నాయకత్వ నిష్ఠకను గురించి ఆలిండియా రేడియో ఇటీవల అనేక రకాల ప్రసారాలు చేస్తున్నది.

శ్రీమతి ఇందిర ప్రసంగాలు, ప్రకటనలలో నుంచి కొన్నిటిని ప్రసారం చేయడమే కాక, ఆమె నిర్ణయాలపై గోష్ఠులను కూడా ఆలిండియా రేడియో ప్రసారం చేస్తున్నది. అయితే, ఇండో-అమెరికన్ బాండేజ్‌పైన, మొన్న శ్రీమతి ఇందిర పత్రికా గోష్ఠిపైన చేసిన ప్రసారాలు అంతగా సంతృప్తికరంగా లేవు. ఒకటి రెండు టీలో పాల్గొన్న వారైనా సరిగా వ్యవహరించి వుండకపోవాలి; లేదా రికార్డింగు అయినా సరిగా వుండి వుండాలి. కాని రూపాయి విలువ తగ్గింపుపై జరిగిన చర్చ మాత్రం బాగున్నది. సామాన్య మానవుని అభిప్రాయం రికార్డింగు మాత్రం బాగాలేదు.

మన ప్రచారం, ప్రభుత్వ చర్యలలోని లోపమేమంటే, కేవలం పట్టణాల ప్రయోజనాల కోసమే అని ఉద్దేశింపబడ్డాయి. మన గ్రామాలలో వ్యవసాయం అలాగే ఎందుకు వుండిపోయిందంటే, అక్కడి ప్రజలు రాజకీయమైన ఒత్తిడిని తీసుకురాలేక. కాని, పట్టణాలలోని వారుమాత్రం సమ్మెలు, హర్తాల్స్, బంద్‌లు, ప్రదర్శనలు, ఆస్తుల విధ్వంసంచేస్తూ వుంటారు. వారిని సంతృప్తిపరచడానికే అధికారవర్గం ప్రయత్నిస్తున్నది. అందువల్ల, ద్రవ్యోల్బణం, క్రమశిక్షణా రాహిత్యం పెరిగిపోతున్నాయి.

కేంద్ర ప్రయోగశాల

ఏ కొత్త చర్యను తంపెట్టినా, ముందు ఢిల్లీ దానికి ప్రయోగశాల అవుతున్నది. ఇటీవల నిర్మాణం పూర్తి అయిన సూపర్ మార్కెట్టును ప్రభుత్వం తీసుకుంది. అక్కడ డిపార్టుమెంటు స్టోర్స్‌ను నడపవలసి వుంది. దాన్ని దుకాణదారులకు అద్దెకిచ్చి నప్పుడు, దాని నిర్మాణానికి అయిన ఖర్చుకంటె చాలా ఆదాయం వస్తుందని భావించబడింది. కాని, గవర్నమెంటు షాపు పెడితే మాత్రం నష్టం రావచ్చు.

ఈ సందర్భంలో ఒక సీనియర్ ప్రభుత్వోద్యోగి అతుహాలకరమైన ఒకతరంతాన్ని పేర్కొన్నారు. ఆయన విత్తనాలను కొనడానికి ఒక ప్రభుత్వసంస్థ కార్యాలయానికి వెళ్ళారు. అక్కడ వున్న గుమస్తా ఇరవై కావలసిన విత్తనాలిచ్చి, దాన్ని తన కాస్ బుక్కులో నమోదు చేసుకుని, డబ్బు వ్రాసి, దాన్నికొనుగోలు దారుని వద్దకం, చియనమా కావాలన్నాడు. ఇంత చేస్తే ఆ కొనుగోలు మొత్తం రూపాయి మించలేదు. ఈ తతంగానికి ఇంచుమించు అరగంట పట్టింది. తాను విత్తనాలను బ్లాక్ మార్కెట్టులో అమ్మినట్టు అరిసేసు "హంబగ్" అయినట్టు అనవాడు రాకుండా ఆ గుమస్తా మరి, జాగ్రత్తపడినాడట!

ప్రజలకు దుకాణాలకు అవసరం లేని ఈ తతంగమంతా ప్రభుత్వ నిష్క్రియాశాలకు గాని, సహకార సంస్థలుగాని తప్పనివి.

పట్టణాలలోని ప్రజలకు సంతృప్తి పరచడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితోనే కృషిచేస్తున్నది. కాని ఆ ప్రయత్నంలో అవి వారి అసంతృప్తిని మరింతగా కొనితెచ్చుకుంటున్నది.

కాశ్మీర్‌లో పాక్ గూఢచారుల పన్నివేత

శ్రీనగర్, జూన్ 21 — నిన్న కాశ్మీర్ పోలీసులు ఇక్కడకు పది మైళ్ళ దూరంలోవున్న బద్గాం ప్రాంతంలో ఇద్దరు వ్యక్తులను అరెస్టుచేసి వారి నుంచి కొన్ని పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

ఈ చర్యతో తాము ఒక పెద్ద పాకిస్తానీ గూఢచారి ముఠాను విధ్వంసం చేసినట్టు వారు చెబుతున్నారు.

అరెస్టయిన వారిలో ఒక వ్యక్తిని ప్రస్తుతం కాశ్మీరు ముఖ్యమంత్రి శ్రీ సాదిక్‌ను, సమాజాభివృద్ధి శాఖ మంత్రి ఘులాం రసూల్‌కర్‌ను హత్య చేసే పని తమకు అప్పగించబడినదని అతడు అంగీకరించినట్టు పోలీసులు చెప్పారు.

"అందరు హర్షించిన ఒప్పందం"

(1 వ పేజీ తరువాయి)

సైకోగడం జరిగిన అనంతరం "పరస్పరం మర్యాదతోనే కూర్చుంటాము" అని కూడా ఆయన చెప్పాడు.

సర్దార్, సాంకేతికాభివృద్ధి శాఖ యూనియన్ మంత్రి శ్రీ కొత్త లక్ష్మీనారాయణ్ కూడా నగరంలో మూడు రోజులు గడిపిన అనంతరం నేటి సాయంత్రం ఢిల్లీ వెళ్ళారు.

మరొక పత్రికా గోష్ఠిలో శ్రీ రఘురామయ్య మాట్లాడుతూ, శ్రీ పంజీవయ్య, శ్రీ పంజీవరెడ్డి గారలు వచ్చి హాజరు కావడంతో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు చరిత్రలో నూతనాధ్యాయం ప్రారంభమైనదని, అనేక సంవత్సరాల అనంతరం వివిధ వర్గాలలో కూడిన రాష్ట్ర సామాజిక వ్యవస్థ రాజకీయ వ్యవస్థలో ప్రతిబింబించడానికి అనువైన వాతావరణం ఏర్పడిందని శ్రీ రఘురామయ్య అభివర్ణించారు. ఈ పరిణామాలు కాంగ్రెసు సంస్థను పరిపుష్టి చేశాయేగాక, శ్రీమతి ఇందిరా గాంధి నాయకత్వాన్ని బలపరచి, కాంగ్రెసు వాదులు పోరాడుటకు చేతులెత్తి నమస్కరించే కొత్త వాతావరణాన్ని సృష్టించవచ్చని శ్రీ రఘురామయ్య పేర్కొన్నారు.

ఈ కొత్త పరిణామాలవల్ల 1967 జనరల్ ఎన్నికలలో కాంగ్రెసు విజయానికి అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని కూడా శ్రీ రఘురామయ్య పేర్కొన్నారు.

ఈ కొత్త పరిణామాలు ఏ కొద్ది మందితో పరిమితమైన ఏర్పాటుగా భావించరాదని, తమ ప్రస్తుత ఒప్పందాన్ని అంగీకరించే ఎవరితోనైనా సహకరించడానికి తాము సిద్ధంగా వున్నామని ఆయన స్పష్టంచేసి, కాంగ్రెసును బలపరచడమే ఈ పరిణామాల లక్ష్యంతాని తుర్పులం చేసుకుంటం కాదని వివరించారు. ఆంధ్రలోని కాంగ్రెసు వాదులలో చీలిక రాకుండుటకు స్వస్తిచెప్పడం కూడా ఈ పరిణామాల అంతర్యమని ఆయన పేర్కొన్నారు.

ఈ ఒప్పందంలో భాగస్వామిగా చేరమని శ్రీ బ్రహ్మానందరెడ్డిని ఎందుకు ఆహ్వానించలేదని ఒక విలేకరి ప్రశ్నించగా "స్నేహమైనా పరస్పరమైనా రెండువైపులా కలిస్తేకాని సాధ్యపడదు. స్నేహం కలపుకొనడం అనంది లేదా గట్టు పెట్టుకొనడం అనంది ఒకేవ్యక్తి వల్లకాని ఒకేపక్షంవల్ల మాత్రమే కాని సాధ్యపడదు" అని ఆయన జవాబిచ్చారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి లోగడ ఢిల్లీ వచ్చినప్పుడు ఆయనను తాము కలుసుకున్నామని, ఆ తరువాత కొద్దిరోజులకు శ్రీ పంజీవరెడ్డితో సమావేశం జరిపామని ఆయన వివరించారు.

శ్రీ పంజీవరెడ్డితో తాము జరిపిన చర్చల వల్ల మనస్సులు మాత్రమేకాక, హృదయాలు కూడా కలిశాయని, ఉభయపక్షాలలోను చిత్తశుద్ధి స్పష్టంగా గోచరించిందని ఆయన అన్నారు.

ఢిల్లీలో పరిణామ్య జరిగిన అనంతరం శ్రీ పంజీవయ్య, శ్రీ పంజీవరెడ్డి కలసి సంయుక్త ప్రకటన ఎందుకు చేయలేదని విలేకరులు ప్రశ్నించగా, శ్రీ పంజీవయ్య దీనికు విలేకరులలో కొందరు రావడం అలవాటైన ఫలితంగా ఈ సంయుక్త ప్రకటన సాధ్యంకాలేదని ఆయనన్నారు. అయితే, తమ ఒప్పందానికి సంబంధించిన ప్రకటనను జారీచేయడానికి శ్రీ పంజీవరెడ్డి తమకు సమ్మతిని తెలిపారని శ్రీ రఘురామయ్య పేర్కొన్నారు. శ్రీ పంజీవరెడ్డి హైదరాబాదు వచ్చినప్పుడు ఈ విషయాన్ని పూర్తిగా వివరించ గలరన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఈ ఒప్పందానికి వచ్చిన రెండు పక్షాలలో ఒకటి దానిని ఉల్లంఘిస్తే అప్పుడు పరిస్థితి ఏమిటని ఒక విలేకరి ప్రశ్నించగా "పెళ్ళికి ముందు విడాకులను గురించి యోచించడం హైందవ సంప్రదాయం కాదు. మాలో ఒకరి వల్ల మరొకరికి విశ్వాసం వున్నది. మంచి కలగాలనే ఆశించాలి" అని ఆయన వివరించారు.

రూపాయి విలువను తగ్గించిన తర్వాత ఒక వారం రోజులలో కేరళలో వస్తువుల ధరలు నూటికి రెండు మూడు వంతుల వరకు పెరిగాయని గణాంకాలు తెలియజేశారు డాక్టర్ గోపాలకృష్ణన్ తెలియజేసినట్టు తెలుసు. కేంద్రం వారు.

మార్కెట్లలో గందరగోళం

కాంగ్రెసు "కొత్త" కార్యదర్శి

శ్రీ సాదిక్ అలీ

భారతజాతీయ కాంగ్రెసు కొత్త కార్యదర్శిగా మొన్న నియమించబడిన శ్రీ సాదిక్ అలీ ఆ పదవికి పాతకాపే. కాంగ్రెసు చరిత్రలో అత్యంత క్లిష్టమైన 1938-48 సంవత్సరాల మధ్య కాలంలో అలహాబాద్‌లో వున్న ఏ ఐ. సి. సి. కార్యాలయం శాశ్వత కార్యదర్శిగా ఆయన పని చేశారుమేకాక, ఆ తరువాత కొన్ని సంవత్సరాలు ఆయన కాంగ్రెసు కార్యదర్శిగా కూడా వ్యవహరించారు. శ్రీ సాదిక్ అలీ ఏ ఐ. సి. సి. కార్యాలయ శాశ్వత కార్యదర్శిగా వున్న కాలంలో కాంగ్రెసు ఒక పోరాట సంస్థ. ఆ సంస్థను 1940లో వ్యక్తి సత్యాగ్రహానికి, 1942 లో క్విట్ ఇండియా ఉద్యమానికి సంసిద్ధం చేయడంలో ఆయన ప్రముఖపాత్ర వహించారు.

ఆయన సంస్థ నిర్వహణ సామర్థ్యం, క్లిష్ట సమయాలలో సయితం చలించకుండా దాన్ని నడపడంలో ఆయనకుగల దక్షత నాయకుల ప్రశంసలను పొందాయి.

ఏ. ఐ. సి. సి. కార్యాలయం అలహాబాద్‌లోని స్వరాజ్య భవనంనుంచి ఢిల్లీలోని జంతర్ మంతర్ రోడ్డులో గల ఏడవ నంబరు భవనంలోకి మారిన తరువాత ఆయన ఆ కార్యాలయం శాశ్వత కార్యదర్శి పదవికి రాజీనామా చేశారు. 1950లో కాంగ్రెసు నాయకత్వం ఆయనను పార్లమెంటుకు సభ్యుడుగా నంపడం ద్వారా ఆయన సంస్థకు చేసిన సేవలను గుర్తించిన దని చెప్పాలి.

శ్రీ సాదిక్ అలీ పండిట్ నెహ్రూ "మైండ్" అని చెప్పవచ్చు. అలహాబాద్ యూనివర్సిటీ నుంచి బి ఏ. పట్టాను స్వీకరించిన తరువాత గాంధేయ పద్ధతులపై యు. పి. లోని ఒక గ్రామంలో సేవాకేంద్రాన్ని నిర్వహిస్తున్న శ్రీ సాదిక్ అలీ శ్రీ నెహ్రూ "స్వరాజ్యభవన్"లో ప్రవేశపెట్టారు. అందువల్లనే ఆయనను ఏ. ఐ. సి. సి కార్యాలయంలో "నెహ్రూ ప్రతినిధి" అనేవారు.

1951 లో సాదిక్ అలీ కాంగ్రెసు నుంచి రాజీనామాచేసి, కృపలానీ, రఫీ సాహెబ్‌లతో పాటు కిసాన్ మజ్‌దూర్ ప్రజా పార్టీలో చేరాడు. ఆయనను ఆ పార్టీ కార్యదర్శిగా రఫీ సాహెబ్ నియమించాడు. ఆ తరువాత రఫీ అహమ్మద్ కిద్వాయి కాంగ్రెసులో తిరిగి చేరారు. సాదిక్ మాత్రం కొంతకాలంపాటు కె. ఎమ్. పి. లోనే వున్నారు. ఆ పిమ్మట ఆయన కాంగ్రెసులో చేరినప్పుడు ఆ పిమ్మట శ్రీ నెహ్రూ కాంగ్రెసు కార్యదర్శిగా నియమించాడు.

శ్రీ సాదిక్ రాజస్థాన్‌కు చెందినట్టివాడు. ఆయన

చతుర్థ ప్రణాళికలో భాగంగా దక్షిణాది రాష్ట్రాలలో దుర్భిక్ష నివారణకు శాశ్వత పథకం

కోపరేటివ్ స్టోర్సు విస్తరణ కార్యక్రమం

క్రమములో జాప్యం జరుగకుండా తగుచర్యలు
సైకానవలసిందిగా రాష్ట్రాలకు కేంద్రం ఆదేశం

న్యూఢిల్లీ, జూన్ 20—

గత వారంలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రకటించిన ప్రకారం, దేశంలోని కోపరేటివ్‌స్టోర్సు విస్తరణ కార్యక్రమాన్ని అమలు చేయడంలో ఎట్టి జాప్యం పనికిరాదని అన్ని రాష్ట్రాలకు కేంద్రప్రభుత్వం తెలియజేసింది.

రాజధానిలో జరిగిన ఉప్పుసత్యాగ్రహ అభివృద్ధి పథకాలలో కోపరేటివ్ స్టోర్సు అభివృద్ధి కార్యక్రమం వివరాలను రూపొందించి, ఈ కార్యక్రమాన్ని రూపొందించే బాధ్యత రాష్ట్ర అధికారుల సమావేశాన్ని నవంబరునాడు ఏర్పాటు చేశారు.

అన్ని రాష్ట్రాల సహకార శాఖ కార్యదర్శులు, సహకార సంఘాల రిజిస్ట్రారులు, వివిధ యోగదారుల సంఘాల ఫెడరేషన్ రిజిస్ట్రారులు, రాష్ట్ర విభాగాధిపతుల సమావేశాలు, రాష్ట్ర మార్కెటింగ్ ఫెడరేషన్ రైస్మిల్లులు, ఎగ్జిక్యూటివ్ అధికారి రిజర్వుబ్యాంకు, స్టేట్‌బ్యాంకు, ప్లానింగ్ కమిషన్, కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ, కేంద్ర శాఖ, కార్మిక మంత్రిత్వశాఖలకు చెందిన ప్రతినిధులు మూడురోజులపాటు జరిగే ఈ సమావేశంలో పాల్గొంటారు.

వినియోగదారుల కోపరేటివ్ స్టోర్సును అభివృద్ధి పరచడానికి కార్యక్రమాని దర్శించడంతోపాటు, ఎక్కువ పరిగణించబడి విస్తృతమైన సాగు కార్యక్రమానికి అవసరమైన ఋణ సౌకర్యాలు, ప్రాథమిక పరపతి సంఘాలను పునర్వ్యవస్థీకరించవలసిన అవసరం మున్నగు విషయాలను గురించికూడా ఈ సమావేశంలో చర్చిస్తారు.

101 హోల్‌సేల్ కోపరేటివ్ స్టోర్సు, రెండువేల ప్రాథమిక, బ్రాంచి స్టోర్సు నెలకొల్పవలసివున్నది. ప్రస్తుతం 168 జిల్లాలలోవున్న హోల్‌సేల్ స్టోర్సు నిర్వహణ కూడా అభివృద్ధి చేయబడుతుంది.

రిపబ్లికు మెంటర్ హోల్‌సేల్ కోపరేటివ్ స్టోర్సు, బాటి బ్రాంచీలుగా నిర్వహించాలని ప్రతినిధులు మూడురోజులపాటు జరిగే ఈ సమావేశంలో పాల్గొంటారు.

వినియోగదారుల కోపరేటివ్ స్టోర్సును

శ్రీ కామరాజ్ రష్యాపర్యటన వాయిదా

న్యూఢిల్లీ, జూన్ 20— కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ సోవియెట్ యూనియన్ పర్యటన వాయిదాపడింది. ఆ యాత్ర పర్యటన తేదీని తిరిగి నిర్ణయించవలసివుంది.

మద్రాసు పరిశీలన మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్‌తో కలసి శ్రీ కామరాజ్ 23 వ తేదీన మాస్కో వెళ్ళవలసివుంది.

ఎప్పటి వరకు పర్యటన వాయిదా పడినదనే ప్రశ్నకు "నాకు తెలియదు" అని శ్రీ కామరాజ్ సమాధానం చెప్పారు.

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ సోవియెట్ యూనియన్‌తో పాటు మరికొన్ని తూర్పు యూరోపియన్ దేశాల పర్యటించవలసి వుంది.

శ్రీ కామరాజ్ 22, 23 తేదీలలో మద్రాసు వెళతారు.

విజయవాడ అగ్నిబాధితులకు ప్రధాని విరాళం

విజయవాడ జూన్ 20— విజయవాడలోని అగ్నిబాధితుల సహాయార్థం ప్రధాని సహాయ నిధినుంచి 21 వేల రూపాయలను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి మంజూరు చేశారు.

20 వేల రూపాయల చెక్కును ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి ప్రధాని పంపారు.

కేంద్రప్రభుత్వం అమలుచేయాలని తిరుపతి సమావేశం తీర్మానం

సత్వర చర్యల ఆవశ్యకత వివరణకై త్వరలో ఢిల్లీకి ముఖ్యమంత్రుల రాయబారం

తిరుపతి, జూన్ 20 —

ఆంధ్రప్రదేశ్, మైసూర్, మహారాష్ట్ర, మద్రాసురాష్ట్రాలలో దుర్భిక్ష ప్రాంతాల అభివృద్ధి పథకాన్ని చతుర్థ ప్రణాళికలో కేంద్రప్రభుత్వ పథకాలలో చేర్చవలసిన అవశ్యకతను గురించి వివరించడానికి ప్లానింగ్ కమిషన్‌ను సాధ్యమైనంత త్వరలో కలుసుకొనాలని ఇక్కడ సమావేశమైన దక్షిణాదిరాష్ట్రాల ముఖ్యమంత్రులు నిర్ణయించారు.

దుర్భిక్షనివారణకు శాశ్వత చర్యలు గైకొనే పథకాన్ని జాతీయ ప్రణాళికలో లీనం చేయడం అవసరమని, దాన్ని సమగ్ర ప్రాంతీయపథకంగా చేపట్టాలని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

సమావేశం కన్వీనర్, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి ఈ తీర్మానాన్ని ప్రతినిధులందరి విడుదల చేశారు. ఈ సందర్భంలో ఆయన ప్రసంగిస్తూ నాలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర ఆహార మంత్రి ప్రభృతులు సమావేశంలో ఏకాభిప్రాయాన్ని వ్యక్తపరచినందువల్ల, అటు ఈ ప్రాంతంలో దుర్భిక్ష నివారణకు సంయుక్తంగా చేస్తున్న ప్రయత్నం ఫలించడానికి దోహదం చేస్తుందని అన్నారు.

సమావేశంలో ఆమోదించిన తీర్మానం ప్రకారం కొనుత ప్రారంభించిన కాంక్రీటు మాలను ప్లానింగ్‌కమిషన్, కేంద్రప్రభుత్వం చేసి పరిశీలించవలసిన అవసరం ఎంతైనా వున్నదని ఆయన పేర్కొన్నారు.

సమావేశంలో ఈ క్రింది తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

"మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, మైసూరు, మద్రాసు రాష్ట్రాలలోని కొన్నిప్రాంతాలు తీవ్ర దుర్భిక్షానికి గురి అయ్యాయి మూడు సంవత్సరాల ప్రణాళికలోను ఆ ప్రాంతాలపై తగిన శ్రద్ధ తీసుకొనడం జరగలేదు. ఆ ప్రాంతాలలో ఎప్పుడూ ఏదో కొరత వుండనే వుంటుంది. ఒక కొరతనుంచి కోలుకొనేలోపునే మరొక కొరత ఈ ప్రాంతాలను ఎదుర్కొంటున్నది. ఈ ప్రాంతం తూర్పు కనుమలు, పడమటి కనుమలకు మధ్యనున్నది. ఆ ప్రాంతంలో వర్షపాతం కూడా చాలా తక్కువ. అందువల్ల, మొత్తం ఆ ప్రాంతాలన్నింటినీ దుర్భిక్ష ప్రాంతంగా పరిగణించి శాశ్వతంగా దుర్భిక్షాన్ని నివారించడానికి సత్వరచర్యలు తీసుకోవలె.

ఆ ప్రాంతంలో భూమికూడా మిక్కిలి సారవంతమైనట్టిది. నిధులకొరత వల్ల ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు సాధ్య పడడం లేదు. కనుక ఈ ప్రాంతాలకు పునరావాస సౌకర్యాల కల్పనకు ఒక జాతీయ ప్రణాళిక చాలా అవసరం.

సత్ఫలితాలిచ్చే ప్రణాళికను రూపొందించడానికి, ఈ ప్రాంతంలో భూమిని, సహజ వనరులను గురించి సర్వే జరపాలి. ఈ ప్రాంతంలో లభ్యమయ్యే నీటివనరులు, అడవుల గురించి పరిశీలన తెలుసుకోవడానికి ఈ సర్వే చాలా ముఖ్యం కావున దీని అత్యవసరం ప్రాతిపదికపై వెంటనే అమలుజరపాలి.

ఇదేవిధంగా వ్యవసాయక ముడిసామగ్రిపై ఆధారపడివున్న పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి, అడవుల విస్తీర్ణాన్ని పెంచడానికి కూడా ఒక సాంకేతిక విప్లవం బృందాన్ని ఏర్పాటు చేయాలి.

ఈ సమస్యను పరిశీలించి, వైజ్ఞానిక సాంకేతిక నిపుణుల బృందాలను ఏర్పరచి ఉద్యోగ సర్వేలను నిర్వహించడానికే గాకుండా, నాణ్యగల ప్రణాళిక కాలంలో చేపట్టడానికి రూపొందించబడిన వివిధ కార్యక్రమాలను అమలు జరపడానికి సమృద్ధిగా కదుపు నిధులు కేటాయించవలసిందిగా ప్లానింగ్ కమిషన్‌ను విజ్ఞప్తిచేయాలి.

ఇండియాకు మరి 80 వేల టన్నుల బర్మా బియ్యం

న్యూఢిల్లీ, జూన్ 20— ఇండియాకు అదనంగా 80 వేల టన్నుల బియ్యాన్ని సరఫరా చేయడానికి బర్మా అంగీకరించింది.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి కార్యదర్శి శ్రీ ఎల్. కె. ఝా గతవారంలో జనరల్ నెవిన్‌తో జరిపిన చర్చల ఫలితంగా బర్మా ఈ బియ్యాన్ని సరఫరా చేస్తున్నది.

లోగడనే ఖరారైన ఒప్పందం ప్రకారం సెప్టెంబర్‌నాటికి ఇండియాకు 569 వేల టన్నుల బియ్యాన్ని బర్మా సరఫరా చేయగలదని ఆశిస్తున్నారు. 1966లో ఇండియాకు కనీసం మరి రెండు లక్షల టన్నుల బియ్యం అవసరం కాగలదు. ఇందులో 80 వేల టన్నుల బియ్యాన్ని సరఫరా చేయడానికి బర్మా అంగీకారం మిచ్చింది.

మాస్కోలో డిగోల్‌కు ఘనస్వాగతం

మాస్కో, జూన్ 20— రష్యాలో 12 రోజుల అధికార పర్యటనకు నేడిక్కడకు వచ్చిన ఫ్రాన్సు అధ్యక్షుడు జనరల్ డిగోల్‌కు మాస్కోలో ఘనస్వాగతం లభించింది.

సోవియెట్ అధ్యక్షుడు పోడ్‌గోర్నీ తనకు స్వాగతం చెప్పుతూ చేసిన ప్రసంగానికి డిగోల్ జవాబిస్తూ యూరపు ఖండానికి సమైక్యతను, భద్రతను సమకూర్చడానికి రష్యా, ఫ్రాన్సులు సమష్టి కృషి జరపాలని అన్నారు.

తన పర్యటన ఫలితంగా యూరపు దేశాల మధ్య మైత్రి ప్రాతిపదికపై సంబంధాలు ఏర్పడగలవన్న ఆశాభావాన్ని డిగోల్ వ్యక్తంచేశారు. తన ద్వారా ఫ్రాన్సు ప్రజలు సోవియట్ ప్రజలను అభినందిస్తున్నారని డిగోల్ పేర్కొని సోవియట్ రష్యా చిరకాలం వర్ధిల్లాలని డిగోల్ అన్నారు.

(శేష కాలం తరువాయి)

వదిలి పెట్టుకోగలదనే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు.

విశాఖపట్నంలోనే ఉక్కు కర్మాగారాన్ని స్థాపించడం జరిగుతుందనే అభిప్రాయాన్ని వెలిబుచ్చుతూ, ఆంధ్రులకోర్కెలను కేంద్రం తృప్తీకరించాలనుకుంటుందని ఆయన అన్నారు.

బ్రిటిష్-అమెరికన్ ఓడలు బృందం కనిపించి నిపారనులు, వ్యర్థీయ ప్రధాని లాల్ బహదూర్ చేసిన వాగ్దానం విశాఖపట్నంలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణాన్ని బలపరుస్తూనే యని ఆయన అన్నారు. ఆంధ్రులకు కనుక అన్యాయం జరిగితే రాబోయే పరిణామాలను గురించి కేంద్రానికి బాగా తెలుసునని ఆయన అన్నారు.

మహారాణి శ్రీమతి రామకుమారీదేవి ప్రసంగిస్తూ, విశాఖపట్నంలో ఉక్కు కర్మాగారం ఉండాలనే విషయంతో తానుపూర్తిగా ఏకీభవిస్తున్నానని, ఇందుకు తన వజ్రకుండలాలు సైతం వినియోగించగలనని అన్నారు. విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలకు తాను సేవ చేయగలనని ఆమె అన్నారు.

ఐ. యన్. టి. యు. సి అధ్యక్షుడు శ్రీ ఏ. మహదేవయ్య, టాను కాంగ్రెసు కన్వీనర్ శ్రీ యం. వెంకటేశ్వర్లు కూడా ప్రసంగించారు.

ధరల స్థిరీకరణపై అఖిలపక్ష సంఘం

కేంద్రానికి తగు సలహాలిచ్చే నిమిత్తం
పార్లమెంటు సభ్యులతో ఏర్పాటుకు నిర్ణయం

కలకత్తా, జూన్ 20—

ధరల స్థిరీకరణకు, రూపాయివిలువ తగ్గింపు ఫలితంగా ఆర్థిక వ్యవస్థలో అశించిన దీర్ఘకాలిక ప్రయోజనాలను సాధించడానికి తగువర్యలను రూపొందించడంలో ప్రభుత్వానికి సహాయపడేందుకు పార్లమెంటులోని అన్నిపక్షాల సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని కేంద్రప్రభుత్వం సంకల్పించింది.

ఈ విషయాన్ని తెలియజేస్తూ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎన్. సి. చటర్జీకి ఒక లేఖ వ్రాశారు.

ఆ సందర్భంలో సభ్యుడుగా వుండవలసిందిగా శ్రీ చటర్జీని ఆహ్వానిస్తూ వ్రాసిన లేఖలో శ్రీమతి గాంధి ఇంకా ఇలా పేర్కొన్నారు:

"రూపాయి విలువ తగ్గింపువల్ల ఆర్థిక వ్యవస్థపై దాని దుష్ప్రభావాలు వుండగల సన్న అందోళనను అర్థం చేసుకొన్నాము. ధరలు పెరుగుతున్నాయి. ఈ విషయాన్ని గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నది."

ఎవరి ఒత్తిడికి లొంగి రూపాయి విలువను తగ్గించాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించలేదని శ్రీమతి ఇందిరా గాంధి పేర్కొంటూ వాలా బాధతో ఈ నిర్ణయం తీసుకొన్నామని, నిర్ణయాన్ని గైకొనేటానికి ముందు జాగ్రత్తగా ఆలోచించామని వివరించారు.

దేశ ప్రయోజనాల దృష్ట్యా ఈ చర్య తీసుకోవడం అవసరమని తాను భావించి, ఈ నిర్ణయం తీసుకున్నామని ఆమె చెప్పారు. తమ విద్యుక్త ధర్మాన్ని నెరవేర్చడంలో వెనుదీయరాదని ప్రభుత్వం భావించినదని శ్రీమతి ఇందిరా గాంధి పేర్కొన్నారు.

శ్రీ చటర్జీ ప్రస్తుతం అస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

చౌ ఎన్-లైతో ఇందిరాగాంధి సమావేశం?

కయిరోలో ఏర్పాటుకు నాసర్ యత్నిస్తున్నట్లు వదంతులు

కయిరో, జూన్ 20— ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, చైనా ప్రధాని చౌ ఎన్-లై ల సమావేశాన్ని వచ్చే నెలలో ఏర్పాటుచేయడానికి ప్రెసిడెంటు నాసర్ యత్నించవచ్చునని ఇక్కడి రాజకీయవర్గాలలో ఊహాగానాలు జరుగుతున్నాయి.

అదేవిధంగా అధ్యక్షుడు శ్రీమతి ఇందిరాగాంధీ, చౌ ఎన్-లైల సమావేశం కయిరోలో ఏర్పాటు అయితే, ఆ సమావేశం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి మాస్కో వెళ్ళడానికి ముందుగానే అమె కయిరో వచ్చి వెళ్ళగలదని అంటున్నారు.

అదే సమయంలో చౌ ఎన్-లై కూడా కయిరో సందర్శించవచ్చు.

అయితే ఈ పర్యటన తేదీలపై ఇంకా తుది నిర్ణయం జరగలేదు.

చౌ ఎన్-లై పర్యటనను అతి రహస్యంగా వుంచుకున్నారు. కాని ఆయన రాకకోసం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలుస్తున్నది.

లోగడ ప్రెసిడెంట్ నాసర్ ఒకసారి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, చౌ ఎన్-లైల సమావేశం ఏర్పాటు చేయడానికి యత్నించారు కాని శ్రీ శాస్త్రి అందుకు విరాకరించారు.

విదేశాలకు శ్రీ చౌధురి పయనం

న్యూఢిల్లీ, జూన్ 20— కేంద్ర అధికార మంత్రి శ్రీ కరీంద్ర చౌధురి 17 రోజుల పాటు ఆగ్నేయాసియా దేశాలు, పశ్చిమ ఐరోపా, బ్రిటన్, హాలెండ్, ఫ్రాన్సు, ఇటలీ, ఇతర దేశాలను పర్యటించే ఒక బృందం లేదు ఇక్కడి నుంచి బయలుదేరి వెళ్ళారు.

శ్రీ చౌధురి [illegible] ప్రభుత్వాధ్యక్షులను కలుసుకొని [illegible] యాక్ కాపలేసిన అంతర్జాతీయ సమస్యలను చర్చించి వివరిస్తారు.

ఇండియా సహాయం కోరుతున్న [illegible] ఏడాది "నాన్-ప్రాజెక్టు" సహాయంగా 90 కోట్ల డాలర్లు సహాయం లభించవలసిందని అడుగుతారు.

ఈ ఎగుమతి ప్రాజెక్టు సహాయం క్రింద ఇండియా విదేశాల దేశాల సంస్థ 70 కోట్ల డాలర్లు అందిస్తుందని హామీలు నుంచి ఇటీవల వెలువడిన వార్తలు తెలియజేస్తున్నాయి.

బొంబాయి, జూన్ 21— అధిక ఆహారోత్పత్తి సాధనకు జరుగుతున్న ఉద్యమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం తైవాన్-3 అనే ఒక అధికోత్పత్తి నవ్వగల వరి వంగడాన్ని అభివృద్ధిచేసే కార్యక్రమాన్ని ఇటీవల చేపట్టింది. ఇప్పటివరకు అందిన వివరాలు చాలా ప్రోత్సాహకరంగా ఉన్నాయి.

శాసనమండలి ఎన్నికలలో కాంగ్రెసు విజయావకాశాలు

ఓట్ల పంపిణీ సక్రమంగా జరిగితే తొమ్మిదిమంది గెలవగలరని అభిజ్ఞుల భావన

హైదరాబాద్, జూన్ 21 —

అవిభక్త నియోజకవర్గంనుంచి శాసనమండలికి జరగనున్న ఎన్నికలలో కాంగ్రెసుపార్టీ తమ ఓట్లను సక్రమంగా కేటాయించిన పక్షంలో అధికారరీత్యా పోటీచేస్తున్న ఏడుగురు అభ్యర్థులు మాత్రమేగాక ఇండిపెండెంట్లుగా నామినేషన్లు దాఖలుచేసిన ఇద్దరు కాంగ్రెసువాదులుకూడా గెలవడానికి ఎక్కువ అవకాశాలు కలవని కొంతమంది కాంగ్రెసునాయకులు అభిప్రాయపడుతున్నారు.

301 మంది సభ్యులుగల శాసన సభలో కాంగ్రెసు పార్టీ సభ్యుల సంఖ్య 210 శాసన మండలి ఎన్నికలలో గెలుపొందడానికి ఒక్కొక్క అభ్యర్థికి 25 ఓట్లు అవసరమని అంచనా. దీనిప్రకారం కాంగ్రెసు అభ్యర్థులకు ఏడుగురికి కావలసిన ఓట్లు పోను 41 ఓట్లు మిగులుతాయి.

ఏ పార్టీకి చెందని ఇండిపెండెంట్లను కాంగ్రెసు పార్టీ తమవైపు త్రిప్పుకొన్న పక్షంలో మిగతా రెండుస్థానాలు కూడా గెలిచే అవకాశం కలదని కాంగ్రెసు వర్గాలవారు వాదిస్తున్నారు.

వదకొండు స్థానాలకు 13 మంది అభ్యర్థుల నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు రేపటితో ముగుస్తుంది.

35 ఓట్లుగల మితవాదకమ్యూనిస్టుపార్టీ ఒక స్థానానికి పోటీ చేస్తున్నది. ఆ పార్టీ ఆ స్థానాన్ని గెలుచుకొనడం ఖాయం. ఇక పోతే 22 మంది సభ్యులుగల అతివాద కమ్యూనిస్టు పార్టీ ఒక అభ్యర్థిని, 14 మంది సభ్యులుగల స్వతంత్రపార్టీ ఒక అభ్యర్థిని పోటీకి పెట్టాయి. వీరుగాక శాసనమండలి మాజీ సభ్యుడు శ్రీ డి. వి. సుబ్బారావు ఇండిపెండెంట్‌గా నామినేషన్ దాఖలు చేశారు.

అనధికార రీత్యా పోటీ చేస్తున్న ఇద్దరు కాంగ్రెసు వాదులలో ఒకరు గుంటూరు జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ కొండా నారపరెడ్డి. మరొకరు యువజన కాంగ్రెస నాయకుడు శ్రీ జె. రాదాకృష్ణారెడ్డి వీరిద్దరు రెండు కాంగ్రెసులోని ప్రత్యర్థివర్గాల బలపరుస్తున్నట్టు విశ్వసించబడుతున్నది.

ప్రత్యర్థి వర్గాల నాయకులు తమ నిధిదాలను విస్మరించి, ఒక అభ్యర్థిని బలపరచి పక్షంలో అభ్యర్థి విజయపుతూ గెలవడానికి చర్యలకు అవకాశాలు కలవని ఇక్కడి అభిప్రాయపడుతున్నారు.

ఆ స్థానాన్ని భర్తీ చేయవలసిందిగా ప్రదేశ్ కాంగ్రెసును కోరే ప్రతిపాదన ప్రస్తుతానికి లేదని శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి చెప్పినప్పటికీ, ఆ స్థానాన్ని భర్తీచేయవలసిందిగా కొంతమంది ప్రతినిధులు ప్రదేశ్ కాంగ్రెసుకు రిప్రెజెంటేషన్ సమర్పించవచ్చునని అనుకుంటున్నారు.

జూన్ 7 వ తేదీన జరిగిన ప్రదేశ్ ఎలక్షన్ కమిటి సమావేశంలో ముఖ్యమంత్రికి కొద్ది మెజారిటి మాత్రమే వున్నట్టు తెల్లదైనది దీనిదృష్ట్యా ప్రదేశ్ ఎన్నికల సంఘానికి సభ్యుని ఎన్నుకొనే నిమిత్తం ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సర్వసభ్య సమావేశం జరగాలని శ్రీ సంజీవరెడ్డి అనుయాయులు కోరవచ్చునని భావిస్తున్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు నియమావళనుసరించి ఎన్నికల సంఘం సభ్యుల సంఖ్య నిర్ణయించడమేగాక ఈ భర్తీ భర్తీకి జరగవలసిన అవసరంలేనిదని కొందరు పేర్కొంటున్నారు. ఎన్నికల సంఘంలో తొమ్మిదిమంది సభ్యులుండాలని ప్రదేశ్ కాంగ్రెసు సంఘం నిర్ణయించిందని, ముఖ్యమంత్రి, పి.సి.సి. అధ్యక్షులు ఎక్స్-అఫీషియో సభ్యులుగా వుండగలరు కనుక ఈ భర్తీ భర్తీ చేయవలసిందేనని కొందరు పేర్కొంటున్నారు. ప్రదేశ్ కాంగ్రెసులో తమ తమ బలాలు ఎంతెంత వున్నవో తేల్చుకొనడం జరిగిన అనంతరం భర్తీ పరిధి పరిధి సంఘమని భావించడం జరుగుతున్నది. ఎన్నికల సంఘంలో ఖాళీని పిందడానికి జరిగే ఎన్నికలలో ఎవరెవరి బలం ఎంత వున్నదో తేలగలదని పరిశీలకులు భావిస్తున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ తిమ్మారెడ్డి తిరువతి నుంచి రేపు ఇక్కడకు వచ్చిన అనంతరం ఈ కొత్త ఒప్పందంపట్ల వారి అభిప్రాయం ఏ విధంగా వున్నదో తేలగలదని పరిశీలకులు భావిస్తున్నారు.

విజయవాడలో ప్రధాని ఇందిర కార్యక్రమం

విజయవాడ, జూన్. 20— ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి విజయవాడ కార్యక్రమం వివరాలు: 25 వ తేదీ ఉదయం 9.20 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి అగమనం. 9.20 నుంచి 9.35 వరకు స్వాగతం 9.35 కు విమానాశ్రయంలో బయలుదేరి 10.20 గంటలకు ఇన్‌స్పెక్షన్ బంగాళాకు (ఏ బి రోడ్డు, లేసెంట్‌రోడ్డుల మీదుగా) వస్తారు. 10.30 నుంచి 11.30 గంటలవరకు పి. కార్యాలయం, గ్రౌండ్సులో జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారు. 11.30 గంటలకు బయలుదేరి 11.45 గంటలకు అలోవగర్ వెళతారు.

11.55 నుంచి 12.30 వరకు అలోవగర్ కంటోన్మెంట్ ఉత్సవంలో పాల్గొంటారు. 12.45 గంటలకు తిరిగి ఇన్‌స్పెక్షన్ బంగాళాకు వస్తారు. 12.45 నుంచి 1.05 వరకు ఇంటర్వ్యూలు.

1.05 నుంచి 3.00 గంటలవరకు భోజనం, విశ్రాంతి. 3.00 గంటలకు ఇన్‌స్పెక్షన్ బంగాళానుంచి బయలుదేరి 3.25 గంటలకు గన్నవరం విమానాశ్రయం చేరతారు. 3.30 గంటలకు విమానంలో విశాఖపట్నం వెళతారు.

పోలీ జనసందిని లోతు చేయడానికి ఉద్దేశించిన ఇండియా ప్లానింగ్ కౌంసిల్ రేపు సమావేశం జరిగినందుకన్న అభిప్రాయాన్ని కౌంసిల్ రేపు అధికార ప్రతినిధి ఒకరు వ్యక్తపరచినట్లు తెలుస్తున్నది.

హైదరాబాదులో ముమ్మరంగా రాజకీయ సంచలనం

శ్రీ సంజీవయ్య, శ్రీ రఘురామయ్యగార్లతో శాసన సభ్యులు, తదితరుల చర్చలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 20—

కేంద్ర మంత్రులు శ్రీ డి. సంజీవయ్య, శ్రీ కె. రఘురామయ్యగారలు నగరంలో వుండడంతో గడచిన రెండు రోజులుగా ముమ్మరంగా రాజకీయ చర్చలు, సమావేశాలు జరుగుతున్నాయి.

శ్రీ సంజీవరెడ్డి, శ్రీ సంజీవయ్యగార్లు సగం కొంత మంది శాసన సభ్యులతో ఇటీవల జరిగిన ఒప్పందం వల్ల కలిగిన పరిణామాల దృష్ట్యా ఎలా వుండబోతుందో అని కాంగ్రెసు, శాసనసభ్యులు, తదితర కాంగ్రెసు నాయకులు ఇరువురు నాయకులను కలుసుకొని చర్చలు జరుపుతున్నారు.

హోంమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి విద్యామంత్రి శ్రీ నూతల రామచంద్రారెడ్డి గారలుకూడా కొన్ని సమావేశాలలో పాల్గొన్నారు.

శనివారం ఉదయం ఢిల్లీలో జరిగిన ఒప్పందం ప్రకారం రాష్ట్రంలోని రాజకీయ పరిణామాలను చూడడానికి శ్రీ సంజీవయ్య, కార్యకర్తల శ్రీ రఘురామయ్య, శ్రీ సుబ్బారెడ్డి, శ్రీ రామచంద్రారెడ్డి గారలు ఒక కమిటీగా ఏర్పడిన ప్రకారం కాంగ్రెసు, శాసనసభ్యులు, తదితర కాంగ్రెసు నాయకులు ఇరువురు నాయకులను కలుసుకొని చర్చలు జరుపుతున్నారు.

హోంమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి విద్యామంత్రి శ్రీ నూతల రామచంద్రారెడ్డి గారలుకూడా కొన్ని సమావేశాలలో పాల్గొన్నారు.

శనివారం ఉదయం ఢిల్లీలో జరిగిన ఒప్పందం ప్రకారం రాష్ట్రంలోని రాజకీయ పరిణామాలను చూడడానికి శ్రీ సంజీవయ్య కార్యకర్తల శ్రీ రఘురామయ్య, శ్రీ సుబ్బారెడ్డి, శ్రీ రామచంద్రారెడ్డి గారలు ఒక కమిటీగా ఏర్పడిన ప్రకారం కాంగ్రెసు, శాసనసభ్యులు, తదితర కాంగ్రెసు నాయకులు ఇరువురు నాయకులను కలుసుకొని చర్చలు జరుపుతున్నారు.

"రాజకీయ వాదులకు సువార్త వంటిది"

సంజీవయ్య, సంజీవరెడ్డిగార్ల సయోధ్యపై రఘురామయ్య వ్యాఖ్య

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 20 — రాష్ట్ర రాజకీయాలలో శ్రీ సంజీవరెడ్డి, శ్రీ సంజీవయ్యగార్ల కలయిక రాజకీయ వాదులందరికు "సువార్త" లాంటిదని కేంద్రమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య నేడిక్కడ ఒక సన్మానసభలో పేర్కొన్నారు.

శ్రీ సంజీవయ్య, శ్రీ రఘురామయ్య, శ్రీ రామచంద్రారెడ్డిగార్లకు నేటి సాయంత్రం ముషీరాబాద్‌లో ఒక సన్మాన సభ ఏర్పాటయింది.

భారీ యంత్రాలు సక్రమంగా నడిచేటట్టు చూచేందుకు వీలుగా ఎలక్ట్రానిక్ ఏర్పాట్లు ఏర్పడతాయి. అలాగే ఆంధ్ర రాజకీయాలు సక్రమంగా వుంచేందుకు వీలుగా శ్రీ సంజీవరెడ్డి, శ్రీ సంజీవయ్యగార్ల కలయిక ఏర్పాటయిందని శ్రీ రఘురామయ్య అభివర్ణించారు.

ఈ కలయికతో రాష్ట్ర రాజకీయాలలో బలమైన వర్గ వైషమ్యాలు సమసి పోయాయని అయన అన్నారు.

జూన్ 23 న శ్రీ బెనర్జీ మాస్కో ప్రయాణం

విజయవాడ, జూన్ 21—విజయవాడలోని మారుతి సినిమా, శ్రీనివాస్ మహల్ థియేటర్ల యజమాని శ్రీ పి. జి. బెనర్జీ సోవియట్-ఇండియన్ సాంస్కృతిక సంఘం ఆహ్వానంపై రష్యా వెళ్ళబోతున్నారు. జూన్ 23 వ తేదీ రాత్రి ఎనిమిది గంటలకు ఇక్కడినుంచి బి. టి. ఎక్స్‌ప్రెస్‌లో ఢిల్లీ ఇండియా చేరి వెళుతున్నారు. అక్కడినుంచి ఇండియా రష్యా వెళతారు.

విశాఖపట్నంలో ప్రధానికి స్వాగత సన్నాహాలు

సిటీ కాంగ్రెసు కమిటీ ఆధ్వర్యాన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, జూన్ 21 — నిన్న ఇక్కడ జరిగిన టౌన్ కాంగ్రెసు, ఐ. ఎన్. సి. యు. సి, యూత్ కాంగ్రెసు సంయుక్త సమావేశంలో 25 వ తేదీన ఇక్కడ జరగనున్న ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి బ్రహ్మాండమైన స్వాగతమివ్వాలని తీర్మానించారు.

టౌన్ కాంగ్రెసు అధ్యక్షులు జరిగిన ఈ సమావేశానికి శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ బుకలాపు లక్ష్మీదాసు అధ్యక్షత వహించారు.

ఈ సమావేశానికి జయపూరు మహారాణి [ఒరిస్సా] శ్రీమతి రామకుమారీదేవి కూడా హాజరయ్యారు.

టౌన్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ సింగవరపు సూర్యారావు మహారాణికి స్వాగతం చెబుతూ విశాఖపట్నం లాంటి వెనుకబడిన జిల్లా అభివృద్ధికి ఆమె వారు కృషిచేయాలని విజ్ఞప్తిచేశారు. బహుశాలంగా ఈ జిల్లామీద తీరవన్న పరిస్థితి వున్నదని అయన అన్నారు.

పట్టణానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి రాకసందర్భంలో ఆమెకు ఘనమైన స్వాగతమివ్వాలని తీర్మానించారు.

విశాఖపట్నంలో ఉక్కుఫ్యాక్టరీ నిర్మించాలని శ్రీ సింగవరపు సూర్యారావు సంయుక్తంగా ఒక మెమోరాండం ప్రధానికి సమర్పించడానికి తీర్మానించారు.

జయపూర్ మహారాణి శ్రీమతి రామకుమారీదేవిని పరిచయంచేస్తూ, ఆమె కాంగ్రెసులో చేరినట్లు శ్రీ లక్ష్మీదాసు ప్రకటించారు. విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల అభివృద్ధికి ఆమె పాటుపడగలదని అయన అన్నారు.

ఆంధ్రయూనివర్సిటీ అభివృద్ధికి సంస్థీయ మహారాజా శ్రీ విక్రమదేవ్ వర్మ అందజేసిన సహాయాన్ని శ్రీమతి రామకుమారీదేవి వివ

(మిగతా 6 వ కాలంలో)

డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఎంప్లాయ్‌మెంట్&ట్రైనింగ్ మినిస్ట్రీ ఆఫ్ లేబర్&ఎంప్లాయ్‌మెంట్, న్యూఢిల్లీ—2

ఈ క్రింద తెలిపిన ఉద్యోగములకు 30-6-68 లేక నాటికి ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజీల ద్వారా దరఖాస్తులు కోరబడుచున్నవి. ఇదివరకు రిజిష్టరు చేసుకొనని అభ్యర్థులు వెంటనే తమ సమీపమందలి ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజీలో తమ పేరు రిజిష్టరు చేసుకొని సాదాకాగితముపై ఈ క్రింద ఇవ్వబడిన నమూనాలో తమ దరఖాస్తులను 7-7-68 తేదీ నాటికి చేరునట్లు పంపవలెను. ప్రభుత్వ ఉద్యోగములోనున్న దరఖాస్తు దారులు కూడా తమ అధికారుల ద్వారా స్థానిక ఎంప్లాయ్‌మెంటు ఎక్స్‌ఛేంజీలకు విధిత తేదీ నాటికి చేరునట్లు పంపుకొనవలెను. ఒక్కొక్క ఉద్యోగమునకు ఒక్కొక్క అప్లికేషన్ కావలెను. ఎంప్లాయ్‌మెంటు ఎక్స్‌ఛేంజీలలోగాని లేక ఉద్యోగమివ్వజూచే అధికారులలోగాని ముందుగా వ్రాసిన దరఖాస్తు కాపీలు లేక సమాచారమందు దరఖాస్తు గుర్తించబడవు. సెంట్రల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజీలోకాని, ఎంప్లాయ్‌మెంటు ఎక్స్‌ఛేంజీలో కాని లేక ఉద్యోగమిచ్చువారిచే కాని ఈవిషయమై ఎట్టి ఉత్తర ప్రత్యుత్తరములు నడుపబడవు.

ఎ. మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ :

రిసర్చ్ అసిస్టెంటు (హిస్టరీ) ఒక ఖాళీ జీతము : రు. 325-580. అర్హతలు : ముఖ్యము:హిస్టరీ మాస్టర్స్ డిగ్రీ. గుర్తింపబడిన యూనివర్సిటీనుండి పొందవలెను లేక దానికి సమానమైన అర్హత మరియు హిస్టరీ రివర్సిలో కొంత అనుభవము కోరతగిన అర్హత. డిఫెన్స్ విషయములో కొంత ప్రవేశము. వయస్సు: 18-30 యేండ్లు.

(బి) సెంట్రల్ ఎక్స్‌పైజ్ మరియు లాండ్ కస్టమ్స్:

ఇన్‌స్పెక్టర్లు (సుమారు 12 ఖాళీలు) జీతము : రు. 210-380 మరియు మామూలు అలవెన్సులు. అర్హతలు: గుర్తింపబడిన యూనివర్సిటీ నుండి హైయ్యర్ సెకండరీ/సీనియర్ కేంబ్రిడ్జి లేక దానికి సమాన అర్హత. (ii) అభ్యర్థులు రాష్ట్ర లేక అర్ ఇండియా స్థాయిలో స్పోర్ట్స్‌మన్‌గా ఉండవలెను. ఊర్జ/జాతీయ లేక ఇంటాంతర స్పోర్ట్స్ లేక ఒలింపిక్స్‌నందు పాల్గొన్నవారే అర్హులు. వయస్సు: 19-23 యేండ్లు అర్హులైనవారికి 2 యేండ్లు వడలింపబడును.

(సి) డెవలప్‌మెంట్ కమీషనర్, లక్షద్వీప్

క్రమము: ఈ క్రింది వృత్తులలో జూనియర్ ఫీల్డు ఆఫీసర్లు.

1. మెకానికల్: అర్హతలు: గుర్తింపబడిన యూనివర్సిటి/సంస్థనుండి పొందిన మెకానికల్ ఇంజనీరింగు డిగ్రీ/డిప్లొమా లేక దానికి సమానము. ప్రత్యక్షానుభవము: మెషిన్‌షాపు ప్రాక్టిస్/డిజైన్ మరియు జిగ్స్ డ్రాయింగు, టూల్సుఅండ్‌ఎక్సెస్సరీస్/టూల్సుఅండ్ డైమేకింగ్‌స్మిత్, వెల్డింగ్‌అండ్‌బ్రేజింగ్ షీట్ మెటల్‌వర్క్/మెషిన్‌టూల్సు తయారు/సవిమట్లు తయారు, రిపేరు మరియు మెయింటెనన్స్ కార్పెంటరీ,పాటర్స్‌మేకింగ్, కొయ్యపని, టింబర్ డీజనింగ్ లేక ఇందుకు సంబంధించినవి/తేలికైన ఇంజనీరింగు స్టోర్సు ఉత్పత్తి పనులయందు డిగ్రీహోల్డరు సుమారు ఒక యేడాదియు, డిప్లొమా హోల్డరుకు సుమారు మూడు యేండ్లున్న అనుభవము ఉండవలెను.

2. ఎలక్ట్రికల్: అర్హతలు: గుర్తింపబడిన యూనివర్సిటీ / ఇన్‌స్టిట్యూషన్ నుండి ఎలక్ట్రికల్ ఇంజనీరింగులో డిగ్రీ/డిప్లొమా లేక దానికి సమానము ప్రత్యక్షానుభవము : తేలికైన ఎలక్ట్రికల్ యంత్ర పరికరములు మరియు ఉపకరణములు తయారుచేయుట రేడియో ఉత్పత్తి మరియు ఎలక్ట్రానిక్ పనిముట్లు తయారునందు డిగ్రీహోల్డరుకు సుమారు ఒకయేడాది, డిప్లొమా హోల్డరుకు సుమారు మూడు యేండ్లు ఉండవలెను.

3. మెటలర్జికల్: (ఫౌండరీ/హీట్ ట్రీట్‌మెంటు) అర్హతలు : గుర్తింపబడిన యూనివర్సిటీ లేక సంస్థ నుండి మెటలర్జి డిగ్రీ/డిప్లొమా లేక దానికి సమానము, ప్రత్యక్షానుభవము : ధర్మపు పదును/పర్మింతో వస్తువుల తయారు మరియు పాదరక్షలు/అట్టలకు వయస్సు మరియు అర్హతల కిందింద చెప్పిన వస్తువుల తయారు మరియు ఇందుకు సంబంధించిన వస్తువుల తయారునందు డిగ్రీ హోల్డరుకు సుమారు ఒక యేడాది, డిప్లొమా హోల్డరుకు మూడు యేండ్లు అనుభవము ఉండవలెను.

7. గ్లాస్/సిరమిక్స్: అర్హతలు: గుర్తింపబడిన యూనివర్సిటీ/సంస్థ నుండి గ్లాస్/సిరమిక్స్ టెక్నాలజీ యందు డిగ్రీ/డిప్లొమా లేక దానికి సమానము. ప్రత్యక్షానుభవము: గ్లాసు, గ్లాసు సామగ్రి మరియు సైంటిఫిక్ ఉపకరణములు. టేబుల్ గ్లాస్ వస్తువులు మరియు ఇందుకు సంబంధించిన పాటరీ, పోర్సిలిన్, ఇన్సులేటర్స్, క్రోకరీ మరియు ఇతర సిరమిక్ వస్తువులు తయారుచేయుటయందు డిగ్రీ హోల్డరుకు సుమారు ఒక యేడాది, డిప్లొమా హోల్డరుకు మూడుయేండ్లు అనుభవము ఉండవలెను.

8. ఎకనమిక్స్ ఇన్వెస్టిగేషన్&స్టాటిస్టిక్స్ అర్హతలు:గుర్తింపబడిన యూనివర్సిటీ/సంస్థ నుండి ఎకానమిక్ ఇన్‌వెస్టిగేషన్ ఉద్యోగములకు ఎకనమిక్స్ లేక కామర్స్ మాస్టర్స్‌డిగ్రీ మరియు స్టాటిస్టిక్ ఉద్యోగములకు స్టాటిస్టిక్స్ లేక స్టాటిస్టిక్స్‌తో ఎకానమిక్స్, స్టాటిస్టిక్స్‌తో మాథమాటిక్స్ మాస్టర్స్ డిగ్రీ లేక దానికి సమానము. ప్రత్యక్షానుభవము ఎకనమిక్ పరిశోధనలు, ఇండస్ట్రియల్ సర్వేనమలు నడుపుటయందు మరియు జరపుటయందు మరియు/ లేక ఎకనమిక్ ఇన్‌వెస్టిగేషన్ ఉద్యోగములకు రివర్సి పరుచు. స్టాటిస్టికల్ డేటా సేకరించి కూర్చి విపులీకరించుట లేక స్టాటిస్టికల్ ఉద్యోగములందు సుమారు రెండు యేండ్ల అనుభవము ఉండవలెను.

9 ఇండస్ట్రియల్ మానేజిమెంటు మరియు ప్రొడక్షన్: అర్హతలు: గుర్తింపబడిన యూనివర్సిటీ/సంస్థనుండి అర్ట్స్, సైన్సు లేక కామర్సు డిగ్రీపొంది కాస్ట్/అకౌంటింగ్ లేక లేబర్క్ లేక మార్కెటింగ్ యందు ప్రత్యేక కార్తత లేక దానికి సమానము ప్రత్యక్షానుభవము: స్పెషలైజేషన్ పొందుటలో కనీసము ఒక యేడాది పారిశ్రామిక సంస్థల అనుభవము ఉండవలెను.

ఈ క్రింది వృత్తులకు ఇన్‌వెస్టిగేటర్లు :

